


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట








# ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్రం అవసరం




- జీవితంలో అనుకున్నది సాధించాలి
- చిన్న వయసులో పెళ్లిళ్లు వద్దు
- జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28

ఆడపిల్లకు ఆర్థిక స్వాతంత్రం అవసరమని, చిన్న వయస్సులో పెళ్లి చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో అనుకున్నది సాధించాలని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ,బాలల భద్రత వారం (27 నుంచి 02/05 వరకు) కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మహిళాభివృద్ధి/శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమార బాలికల గర్భధారణ సమస్యలపై, ఇంటి నుంచి పారిపోవడం అనే అంశంపై జిల్లా బాలల సంరక్షణ విభాగం మద్దూరు రైతు వేదికలో కిశోర బాలికలతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఒక్క నిర్ణయం జీవితాన్నే మార్చేస్తుందని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా తొందర పాటు నిర్ణయం తీసుకోరాదని చెప్పారు. తాను హాస్టల్ లో చదువుకునే రోజుల్లో తన రూమ్ మెట్ ఒక అమ్మాయి వాళ్ల అమ్మకు ఆరోగ్యం బాగా లేదని చదువు ఆపేసి పెళ్లి చేసుకుందని, ఇప్పుడు ఆమె ఇద్దరు పిల్లలతో సాధారణ గృహిణిగా జీవనం సాగిస్తోందని, అదే చిన్న వయసులో పెళ్లి చేసుకోకుండా ఉంటే చదువుకుని ఉంటే ఇప్పుడు ఆమె ఎంతో ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉండేదని కలెక్టర్ చెప్పారు. అలాగే 2012 లో తాను డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక కౌమార దశ బాలిక ప్రేమ పేరిట ఆకర్షణకు గురైతే స్వయంగా తానే పోలీసులు, అంగన్ వాడీ సీ డి పీవో లకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాన్ని

# కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

- ఎంపీ డీకే అరుణ
- దిశ సమావేశంలో విభాగాల పనితీరుపై సుదీర్ఘ సమీక్ష




# పెట్రోల్ "పరేషాన్"

- చాలా బంకుల్లో వెలుస్తున్న 'నో స్టాక్' బోర్డులు
- కొన్నిచోట్ల పెట్రోల్ బంకులో బారులు తీరుతున్న వాహనదారులు
- అయోమయానికి గురవుతున్న ప్రయాణికులు




**ప్రజా జ్యోతి :**
**ఏప్రిల్ 28 :**
సగటున సాధారణ ప్రయాణికుడికి పెట్రోలు కష్టాలు తప్పడం లేదు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మాత్రమే కాకుండా ఆర్మూర్ డివిజన్ లో కొన్నిచోట్ల పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ పోయించుకునేందుకు వాహనదారులు క్యూ కడుతుండగా, మరికొన్ని చోట్ల స్టాక్ లేదంటూ నో స్టాక్ బోర్డులు పెట్టి చేతులెత్తేస్తున్నారు పెట్రోల్ బంకు యజమానులు. మొన్నటి వరకు ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో పెట్రోల్ కష్టాలు వచ్చాయని భావించిన ప్రయాణికులు ప్రస్తుతం మార్కెట్లో ఎందుకు కొరత ఏర్పడుతుందో అర్థం కాక, తికమక పడుతున్నారు. డివిజన్ లోని అన్ని మండలాల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే బంకులు సైతం మూత పడడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇంధన కొరతతో ముందు జాగ్రత్తగా ప్రయాణికులు క్యాన్లలో పెట్రోల్, డీజిల్ ముందు జాగ్రత్తగా స్టాక్ చేసుకుంటున్నారు. గతంలో క్రెడిట్ పై ఇందన సరఫరా చేసి పెట్రోల్ బంకులు ప్రస్తుతం ఇందన కొరతతో నగదు చెల్లించిన, పెట్రోల్.. డీజిల్ ను ఇవ్వడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మేయర్ జి. మమత, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ హరిప్రియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కేంద్ర--రాష్ట్ర నిధులతో అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీ సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించాలన్నారు.

వ్యవసాయానికి ప్రాధాన్యం -- చిన్న రైతులకు మద్దతు

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, పెద్ద రైతుల కంటే చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ ఆదేశించారు. వ్యవసాయ పరికరాలు తక్కువ ధరకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ 20 క్లస్టర్లలో 2500 ఎకరాల్లో సాగు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు.

నిలిచిపోయిన పనులపై అసంతృప్తి

ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సోక్‌పిట్స్‌లో చాలా తక్కువ మాత్రమే పూర్తవ్వడంపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్ పెన్షన్లు, యు డి ఐ డి సర్టిఫికెట్ల జారీపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. గండీడ్ మండలం సల్కార్‌పేటలో జరుగుతున్న అక్రమ మైనింగ్ వెంటనే నిలిపివేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మౌలిక వసతులు, రహదారులపై ఆదేశాలు

భారత్‌మాల ప్రాజెక్టు అలైన్‌మెంట్ మార్పుపై స్థానికుల అభ్యంతరాలను పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు. మున్సిపాలిటీలలో అమృత్, 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ నగరంలో చెరువుల పూడిక తొలగింపు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనలపై హెచ్చరిక

ప్రభుత్వ పనుల ప్రారంభం, శంకుస్థాపనల సమయంలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గృహ నిర్మాణం, సంక్షేమ పథకాలపై దృష్టి

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు ప్రాధాన్యం ఇవ్వాలని, పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను త్వరగా పంపిణీ చేయాలని సూచించారు. మైనార్టీ, చేనేత, విద్య, వైద్య తదితర శాఖల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శాఖల అధికారులు కచ్చితంగా అమలు చేయాలని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# నూతన సాంకేతికతతో సమస్యలు పరిష్కారం..

## విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు.. విద్యుత్ శాఖ సిఎండి జితేష్ వి పాటిల్

కల్వకుర్తి: ఏప్రిల్ 28 : విద్యుత్తు రంగంలో అమలు చేస్తున్న నూతన సాంకేతికతతో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని టీజీఎస్ పీడీసీఎల్ సీఎండి జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని జితేష్ వి పాటిల్ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు వెంటనే చేపట్టేందుకు నూతన సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతుకు గురైనప్పుడు త్వరగా వాటికి మరమ్మతులు పూర్తి చేసి రైతులకు అందజేసే క్రమంలో నూతన సాంకేతికత ఎంతో దోహద పడుతుందని సిఎండి జీతేష్ వి పాటిల్ అభిప్రాయపడ్డారు. అధికారులు ఆ దిశగా దృష్టి సారించాలని సిఎండి పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎండి జితేష్ వి పాటిల్ కు మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ వినతి పత్రం



అందజేశారు. కార్యక్రమంలో సిఈ బాలస్వామి, ఎస్ ఈ నరసింహారెడ్డి, డి ఈ శ్రీధర్ శెట్టి, డి ఈ టి ఆర్ ఇ శ్రీనివాసులు, డి ఈ టి రవికుమార్, ఎస్ ఏ ఓ పార్థసారథి, ఏ డి ఈ శంకరయ్య, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్ వాజ్ ఖాన్, కౌన్సిలర్ రాజేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మే డే స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకు పోరాడుదాం- మోష

వనపర్తి,ఏప్రిల్ 28:

141 వ మే డే స్ఫూర్తితో కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దుకు పోరాడుదాం అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోష కార్మికులకు పిలుపునిచ్చారు. వనపర్తి శ్వేతా నగర్ కటికనేని గోపాలరావు భవన్లో 141వ మేడే ఉత్సవాల గోడపత్రికలను విడుదల చేశారు. రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి 44 కార్మిక చట్టాలను సాధించుకోగా కేంద్రం వాటిని నాలుగు లేబర్ కోడులుగా మార్చి చట్టాలను నిర్వీర్యం చేసిందన్నారు. సమ్మె హక్కు సంఘాలు పెట్టుకునే హక్కు వేతనాల పెంపుకు పోరాటం చేసే హక్కును హరించిందన్నారు. రోజుకు 8 పనిగంటలను 12 కు పెంచిందన్నారు. కార్మికుల శ్రమను పారిశ్రామికవేత్తలకు సంపన్నులకు దోచి పెట్టేందుకే కోడులు తెచ్చి కార్మికుల కు నష్టం కలిగించిందన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే ఒకటి నుంచి ఏడు వరకు జిల్లాలో మేడే వారోత్సవాలను నిర్వహిస్తున్నామని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులు సంఘటితమై కార్మిక చట్టాలను రద్దు చేసేదాకా ఉద్యమించాలన్నారు. మేడే వర్ధిల్లాలి, కేంద్ర కార్మికు వ్యతిరేక విధానాలు నశించాలి అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, నేతలు శాంతమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్రం అవసరం

అడ్డుకున్నానని అప్పటి జ్ఞాపకాలను కలెక్టర్ విద్యార్థినులతో పంచుకున్నారు. కౌమార దశలో ప్రేమా, ఇష్టం, అభిమానం అనేవి కేవలం ఆకర్షణ అని, విద్యార్థినిలు వాటికి దూరంగా ఉండాలని కలెక్టర్ హితవు చెప్పారు. బాలికలు మంచిగా చదువుకుని జీవితంలో సెట్ కావాలని అప్పుడే ఆ తర్వాత జీవితం ప్రశాంతంగా ఉంటుందన్నారు.

కౌమార వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్యపరమైన, సామాజికపరంగా వచ్చే సమస్యలు వాటి వల్ల ఎదుర్కొనే ప్రమాదాలపై అదేవిధంగా ఇంటి నుంచి పారిపోవడం వలన లైంగిక దోపిడి,శ్రమ దోపిడి , అక్రమ రవాణా జరగడం, చట్ట పరంగా వచ్చే సమస్యల గురించి వివరించారు. బాల్యవివాహాల నిరోధక చట్టం ,బాలలపై జరిగే లైంగిక దోపిడీ నుంచి రక్షణ చట్టాల గురించి, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం గురించి బాలికలకు అవగాహన కల్పించారు.

ప్రతి బాలిక వాళ్లు అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా చదువుకోవాలని జీవితంలో ఆర్థిక స్థిరత్వం సాధించడం వల్లనే ఏదైనా సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ చదువు కొనసాగించడంపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో

ఎస్ డీ సీ/ఆర్డీవో రాజేందర్ గౌడ్, మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతి జనార్ధన్, కమిషనర్ శ్రీకాంత్, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, డిసిపిఓ కరిష్మా, ఎంపీడీవో, సిడిపిఓ, చైల్డ్ వెల్ఫేర్ అధికారి తిరుపతయ్య, అంగన్వాడి సూపర్ వైజర్ లు,డి సి పి యు, సిబ్బంది పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ కొరత కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే- సిపిఐ

వనపర్తి, ఏప్రిల్ 28

జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత కేంద్ర వైపల్యమేనని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. వనపర్తి భగత్ సింగ్ నగర్ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అమెరికా ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధం వస్తుందని ముందే తెలిసినా ఇంధనాన్ని నిలువ చేసుకోవడంలో కేంద్రం విఫలమైందన్నారు. జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరతతో వినియోగదారులు అల్లాడుతున్నారన్నారు. వనపర్తి పట్టణం, మండలాల్లో బంకులన్నీ నో స్టాక్ బోర్డుతో కనిపిస్తున్నాయన్నారు. పెట్రోల్ డీజిల్ ఉన్న బంకుల వద్ద వందలాదిమంది క్యూ కడుతున్నారని గొడవలు జరుగుతున్నాయి అన్నారు. దీని అవకాశంగా తీసుకొని పట్టణంలో కొందరు లీటర్ పెట్రోల్ రూ. 200 లకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ లేక అల్లాడుతున్న ప్రజలకు ఇప్పుడు పెట్రోల్ డీజిల్ కొరత కూడా ఏర్పడటంతో దిక్కు తోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో వరి కోతలు ఊపందుకున్నాయని మిషన్లకు డీజిల్ దొరకటం లేదన్నారు. ఆటోలు జీపులు కార్లు అద్దెకు నడుపుకునే వారికి కూడా పెట్రోల్ డీజిల్ దొరకటం లేదన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ కొరతను తీర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మోష, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, పెబ్బేర్ పట్టణ నేత శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"కార్యక్రమంతో రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన

**మల్దకల్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమాన్ని మల్దకల్ గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వీరప్ప మాట్లాడుతూ,రైతులు,శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ మధ్య అనుసంధానం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను రైతులకు చేరవేసి పంటల దిగుబడులు,ఆదాయం పెంపునకు ఇది దోహదపడుతుందని వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.బి.ప్రశాంత్ మాట్లాడుతూ,తక్కువ యూరియా వినియోగం,పంట మార్పిడి విధానాలు,మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటల సాగుపై రైతులకు సూచనలు ఇచ్చారు.మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా,ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రవీణ్ మినుములు,కందుల పంటలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన రకాల ద్వారా నాణ్యమైన విత్తనోత్పత్తి చేసి ఆదాయం పెంచుకోవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం



మెరుగుపరచడం,మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం,రసాయన వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు,పాలెం శాస్త్రవేత్తల బృందం, ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**
నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని, తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు. నిన్న సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రంలోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవసరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు. ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రానికి ఎప్పుడు వచ్చారు ? ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువచ్చారని వాకబు చేశారు. కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు , కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో. పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో క్యాప్చర్ కోసం ఎక్కువ టైం వేచి ఉండాల్సి వస్తుంది

### రోజుకు సగటున కూలి డబ్బులు 250 నుండి 350 వరకు ఉండాలి

### కూలీల డబ్బులు అకౌంట్లో జమ కావడం లేదు

**కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**
ఉపాధి హామీ పనిచేయడం కంటే ఫోటో క్యాప్చర్ కోసం ఎక్కువ టైం వేచి ఉండాల్సి వస్తుందని కూలీలు గ్రామాలలో ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న సందర్భంలో ఫోటో క్యాప్చర్ సరైన టైంలో అప్లోడ్ తీసుకోవడం లేదని కూలీలు ఆవేదనలు వ్యక్తం. గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనికి వెళ్లే కూలీలు రోజురోజుకు పెరుగుతున్న కూలీలు. రోజుకు సగటున రెండు వందల యాభై నుంచి 350 రూపాయల వరకు కూలీలు వస్తావి అన్న నమ్మకంతో పనిచేస్తున్న కూలీల సమాచారం, కానీ ఇక్కడ ఫోటో క్యాప్చర్ కోసం పొద్దున మధ్యాహ్నం రెండుసార్లు కూలీలు వేచి ఉండాల్సిన పరిస్థితి గ్రామాలలో ఏర్పడినది. గ్రామంలో పనిచేస్తున్న కూలీల ఫోటోలు ఫీల్డ్ అసిస్టెంట్ ఫోటోలు సరైన టైంలో చూస్తుంటే ఫోటో క్యాప్చర్ తీసుకోవడం లేదని, కొందరిని తీసుకుంటుందని వారు ప్రభుత్వానికి కూలీల తరపున వివరించారు. పనికి వెళ్లిన వాళ్లకు ఫోటో క్యాప్ చర్ తీసి హాజరు వేస్తున్న కొందరికి డబ్బులు తక్కువ వస్తున్నావి అని గ్రామాలలో కూలీల ఆవేదనలు. ఇప్పటికే గ్రామంలో కూలీలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామాలలో కూలీలు సమాచారం ఇస్తున్నారు.ఇది ఇలా ఉండగా గ్రామాలలో వ్యవసాయం పొలాలకు పనిచేయడానికి కూలీలు రైతులకు దొరకడం లేదని రైతులు కూడా



ఇబ్బంది పడుతున్నట్లు గ్రామ రైతుల సమాచారం. అనంతరం పనిచేసిన దినములు అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదని ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వానికి ఆవేదనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూలీలకు సక్రమంగా అకౌంట్లో డబ్బులు పడే విధంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అధికారులు చొరవ తీసుకొని కూలీలకు న్యాయం చేస్తారని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

## పిల్లల ప్రాణాలు ఎంతో విలువైనవి

**సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లే పిల్లలకు ఈతకు పంపించే తల్లిదండ్రులకు హెచ్చరిక పెంట్లవెల్లి మండల ఎస్ఐ**

**కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చిన సందర్భంలో చెరువులో బావిలో ఈతకు వెళ్తున్న విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు పెంట్లవెల్లి మండల ఎస్ఐ పవన్ కుమార్ విజ్ఞప్తి.ప్రస్తుత వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈత కోసం చెరువులు కుంటలు మరియు బావుల వద్దకు వెళ్లే ప్రమాదం ఉందని ఈ విషయంలో తల్లిదండ్రులు అత్యంత




అప్రమత్తంగా ఉండాలని పెంట్లవెల్లి ఎస్ఐ తల్లిదండ్రులకు సూచనలు చేశారు.మంగళవారం ఆయన కొల్లాపూర్ ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో ముఖాముఖి మాట్లాడుతూ, వేసవి తాపం నుండి ఉపశమనం కోసం గ్రామీణ మరియు మండల ప్రాంతాల్లోని విద్యార్థులు యువకులు ఈత నేర్చుకోవాలనే ఉత్సాహంతో నీటి వనరుల వద్దకు వెళ్తుంటారని వివరించారు. అయితే నీటి లోతు తెలియక పోవడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని విద్యార్థులకు తెలియక ప్రాణాల మీదికి కొనితెచ్చుకుంటారని ముందు జాగ్రత్తగా ఎస్సై వివరించారు. సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు ఏం చేస్తున్నారు అనే విషయంపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలి. చిన్న పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు బావుల వద్దకు ఒంటరిగా పంపకూడదు.ఈత రాని వారు లోతైన నీటిలోకి వెళ్లకుండా కట్టడి చేయాలి నీటిలో ఉండే ప్రమాదాల గురించి పిల్లలకు ముందే తల్లిదండ్రులు వివరించి జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. పిల్లల ప్రాణాలు ఎంతో విలువైనవి. సెలవుల్లో సరదా కోసం వెళ్ళే ఈత విషాదంగా మారకుండా ఉండాలంటే తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉంది. నిబంధనలు అతిక్రమించి ప్రమాదకరమైన నీటి వనరుల వద్దకు వెళ్లే వారిపై కూడా దృష్టి మా పోలీస్ సిబ్బంది సారిస్తున్నాం అని ఎస్ఐ ప్రకటనలో తెలిపారు.

## బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఈవోగా పురందర్ కుమార్

**ఎర్రవల్లి ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):**
ఎర్రవల్లి మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బీచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయం ఈవో గా జమ్ములమ్మ పరశరామ స్వామి దేవస్థానం ఈవో పురందర కుమార్ అదనపు బాధ్యతలు మంగళవారం స్వీకరించారు.ఈ సందర్భంగా దేవాలయంలో పూజలు నిర్వహించి సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకున్నారు.



## స్కాలర్‌షిప్ బకాయిల కోసం సీఎం ఇంటి ముట్టడి

### ఏఐఎస్ఎఫ్ పాదయాత్ర

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి రాజశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కో-కన్వీనర్ బి.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# అభివృద్ధి సంక్షేమం అంటేనే కల్వకుంట్ల చంద్రశేఖర రావు

**-ఎంతో ధైర్యంతో బలమైన కఠోర దీక్షతో**

**ఉద్యమాలతో ఆనాడే పార్టీని ఒక్కడిగా ఏర్పాటు చేసి**

**25 సంవత్సరాల పాటు తెలంగాణ కోసం సాగిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ**

**-మిషన్ భగీరథ నీళ్లు గ్రామ గ్రామాన వెలసిన భగీరథుడు**

**మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు**

**-మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మొన్న జరిగిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం సందర్భంగా. ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మన ప్రియతమ నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,
పార్టీ ఏర్పాటు చేసిన నాడు ఉన్న దుర్భరమైన తెలంగాణ పరిస్థితిని ఆనాటి రాజకీయ ముఖచిత్రం గురించి వివరంగా తెలియజేశారు.

ఎంతో ధైర్యంతో బలమైన దీక్షతో ఆనాడు పార్టీని ఒక్కడిగా ఏర్పాటు చేసి 25 సంవత్సరాల పాటు తెలంగాణ కోసం సాగించిన పోరాటాన్ని, ఉద్యమాన్ని, ప్రభుత్వ పరిపాలన పరిణామక్రమాన్ని వివరించారు. పదవులను, రాజీనామాలను ఉద్యమం కోసం ఎలా ఉపయోగించుకున్నారో వివరించారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత సబ్బండ వర్గాల కోసం చేసిన అద్భుతమైన పరిపాలన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత మనం ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకె ఉన్నదని మాట్లాడారు.

రైతుబంధు వంటి అద్భుతమైన పథకాన్ని తీసుకువచ్చి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలకు అందించిన ఘనత ఒక్క గులాబీ పార్టీ జెండాకు మాత్రమే దక్కినది. గత ప్రభుత్వంలో ప్రతి పంటకు 10 రోజుల్లోనే రైతుల అకౌంట్లోకి డబ్బులు పంపితే, ఈరోజు నెలలు దాటినా ఒక్క పైసా పడని ప్రభుత్వ అపసోపాల గురించి మాజీ ఎమ్మెల్యే వర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజం ఎత్తారు.రాష్ట్ర రైతాంగం పడుతున్న బాధలనుంచి త్వరలోనే మళ్లీ కేసిఆర్ ప్రభుత్వం వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాట్లాడారు.రాష్ట్రంలో మళ్ళీ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ప్రజలకు కష్టాలు మళ్లీ మొదలయ్యాయి ముందున్న వ్యవసాయ సంక్షోభం తిరిగి వచ్చింది. కరెంట్ కోతలు ఆత్మహత్యలు విత్తనాల కొరత ఎరువుల కొరత ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వంటి సమస్యల పట్ల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి కూడా మంత్రులు చర్చోపచర్చలు చేయడం ఏమిటని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు,విఫలమవుతుందన్న తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఆనాడే మా ప్రియతమ నాయకుడు నిలిపితే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాల్లో రాష్ట్రాన్ని



నంబర్ వన్‌గా చేస్తుందన్నారు. కానీభూముల కబ్జాలు, ఇళ్ల,కూల్చివేతల్లో రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలుపుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ వంటి పథకాన్ని నడిపి తాగునీరు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.
పార్లమెంట్‌లో భారతీయ జనతా పార్టీ ఎంపీ తేజస్వీ సూర్య అనే వ్యక్తి తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ ఏర్పాటుతో పోలుస్తూ ఒక వేర్పాటువాద సమస్యగా చిత్రీకరించడమే కాకుండా, తూలనాడే విధంగా అవమానించే విధంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టే విధంగా వారేదైతే మాట్లాడారో దాన్ని తీవ్రంగా సమావేశం ఖండించింది.
నిజంగా అక్కడ ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా లోక్ సభలో మరి వెంటనే తిరగబడి అక్కడికక్కడే అవసరమైతే తేజస్వీ సూర్యని నిలదీసి క్షమాపణ చెప్పించే విధంగా కార్యాచరణ ఉండేది అని మాజీ ఎమ్మెల్యే వివరించారు. కానీ ఇవాళ తెలంగాణ ప్రజలు కూడా ఆలోచించాలని గ్రామాలలో జరుగుతున్న అవినీతి గురించి ప్రజలే నిలదీయాలి 6 గ్యారంటీ ల గురించి గ్రామాలలో మాట్లాడాలి. అనంతరం ఇక్కడ ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా చేష్టలుడిగి ఉత్సవ విగ్రహాల మాదిరిగా చూస్తూ కూర్చున్నారు తప్ప. తేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ ఏర్పాటుతో పోల్చినా కనీస స్పందన లేకుండా మరి నిశ్చేష్టులుగా ఏదైతే చూస్తా ఉన్నారో దాన్ని సమావేశం తీవ్రంగా నిరసించింది.తెలంగాణ ప్రజలు దయచేసి తెలంగాణ పార్టీ ఎంపీలు బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు ఏ రకంగా ఉందో ఆలోచించాలి.రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇలాగే ఉంటే గ్రామంలో రైతుల తరపున నిలబడి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని బి ఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. గ్రామాలలో పలు సమస్యల పైన భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజల తరపున నిలబడి కొట్లాడి ప్రభుత్వానికి తెలియపరచి ప్రజల కష్టాలను కడ తీర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రేపు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

## బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి శేఖర్

**కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు డి.శేఖర్ మండల నాయకులు యం.తిరుపతి నాయక్. బి.రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రేపు జరగబోయే బంద్ ను విజయవంతం చేయాలని కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న విద్యార్థులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ లపై ఆధారపడి ఆయా ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు, కాబట్టి విద్యార్థులకు గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ దాదాపు 11వేయిల



కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయి కాబట్టి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వి ఫీజు పోరుబాట కార్యక్రమంలో భాగంగా రేపు జరగబోయే బంద్ ను విజయవంతం చేయాలని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యార్థినీలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు ప్రజాపాలన ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి విద్యార్థినీలతో కలిసి ఉద్యమాలు ఉదృతంగా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ పీజీ గ్యాస్ సిలిండర్ల మార్కులు మే 1 నుంచి కొత్త రూల్స్



**కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో ఉన్న గ్రామాలకు డెలివరీ అవుతున్న గ్యాస్ సిలిండర్లు కొత్త నివేదిక రూల్స్ కేంద్ర ప్రభుత్వం త్వరలోనే నిర్ణయిస్తుందని సమాచారం ఉన్నది. పట్టణాలలో సిలిండర్లు వాడే వినియోగదారులు బుకింగ్ చేసుకోవడానికి కనీసం 25 రోజులు ఉంటుందన్న సమాచారం. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో సిలిండర్లు బుకింగ్ చేసుకోవడానికి 45 రోజులుగా ఉంటుందని తెలుస్తున్న సమాచారం. ఒక బుకింగ్ కు మరో బుకింగ్స్ మధ్య కనీసం 25 రోజులు లేత 45 రోజుల సమయం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సమాచారం. సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత ఓటిపి గ్యాస్ డెలివరీ సమయంలో ఓటిపి కచ్చితంగా అవసరం లేని యెడల ఈ గ్యాస్ బుకింగ్ డెలివరీ కాదని కేంద్ర ప్రభుత్వం సమాచారం. ఆధారిక ప్రమాణీకరణ ఇకపై శాశ్వతం కానున్నది సిలిండర్ మల్లింపును ఆన్లైన్ బుకింగ్ ప్రస్తుతం 98 శాతం బుక్కులు ఆన్లైన్ ద్వారానే జరుగుతుండగా భావించిన కేంద్ర ప్రభుత్వం మే నెల నుండి జనవరి వ్యవస్థ మరింత డిజిటలైజ్ చేస్తున్నారు పని ఈ విధానాన్ని కొత్తగా అమలు చేస్తున్నట్లు సమాచారం, ఇకపై గ్రామాలలో పట్టణాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండి గ్యాస్ బుకింగ్ ను సరైన టైంలో బుకింగ్ చేసుకుని వీలైనంత త్వరగా సిలిండర్ డెలివరీ వచ్చే విధంగా వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వ సమాచారం.

# వడదెబ్బ నివారణకు విస్తృత చర్యలు...

## 2267 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**మిడ్జిల్/మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టారు. ప్రజలకు, ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కూలీలకు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ 2267 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.
క్షయ నిర్ధారణ కార్యక్రమాన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోతినగర్ పరిధిలో నిర్వహించగా, 119 మందికి ఎక్స్-రే పరీక్షలు, 21 మందికి తెమడ పరీక్షలు చేశారు. వీరిలో నలుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.
దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణలో భాగంగా మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మొత్తం 595 గృహాలను సందర్శించి నీటి నిల్వల్లో లార్వా పరిశీలించగా, 18 గృహాల్లో లార్వాను గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అలాగే 19 మంది జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించారు.



# మే డే ను విజయవంతం చేయాలి

అచ్చంపేట ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి,
కార్మికుల హక్కుల సాధనకు పోరాడే దినాన్ని మేడేను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ మంగళవారం ఒక ప్రెస్ నోట్లో తెలిపారు. కార్మికుల హక్కులను పెద్ద కంపెనీలు వారి సమస్యలను పట్టించుకోకుండా చేయడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా బడా కంపెనీలకు దాసోహం చేయడం జరుగుతుందని ఆయన ఆరోపంచారు.. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పరిష్కరించి వారికి న్యాయం చేయకూర్చే విధంగా చట్టాలను రూపుమాపు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మే ఒకటో తేదీన, పట్టణ మండల కేంద్రాల్లో కార్మికుల జెండాను ఎగురవేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసుల కసరత్తు.

## - మత్తు పదార్థాలపై కఠిన హెచ్చరిక"

## - మహిళలు-పిల్లల భద్రతపై పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళలు, పిల్లల భద్రతతో పాటు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల భాగంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు జేపీఎన్సీఈ కళాశాలలో, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్ అక్షర జూనియర్ కళాశాలలో, మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి, బాలానగర్ ఎస్సై లెనిన్ తదితరులు తమ తమ పరిధిలో విద్యార్థులు, మహిళలు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు, బాలల భద్రత సమాజంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. చిన్నారులు మంచి-చెడు స్పర్శ (గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్)పై అవగాహన కలిగి ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా గురువులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మత్తు పదార్థాలపై మాట్లాడుతూ యువత



భవిష్యత్తును అవి నాశనం చేస్తాయని, ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, సామాజికంగా తీవ్ర నష్టాలు కలిగిస్తాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లు అలవరచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ యేజాజుద్దీన్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి, బాలానగర్ ఎస్సై లెనిన్, భరోసా ఉమెన్ ఎస్ఐ అరుణ, భరోసా సిబ్బంది మరియు ఇతర పోలీసులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు-నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు న్యాయం చేయాలి

## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు




**గద్వాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు,దర్యాప్తు నాణ్యత,నేరాల నియంత్రణ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చూసి నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిస్తూ,బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు పెట్రోలింగ్‌ను బలోపేతం చేసి,బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు,ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు.ముఖ్యంగా సైబర్ నేరాల నివారణకు గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అక్రమ గంజాయి రవాణా, మట్కా,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని,ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచాలని చెప్పారు.మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ స్థాయిలో పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ విలేజ్ పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను గుర్తించాలని,ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనంగా,ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ వీక్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని,డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్,డీఎస్పీ వై.మొగిలయ్య,సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు,ఇతర జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

## చేనేతపై అవగాహన సదస్సు




నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి

ఉపాధి హామీని అందించే సాంకేతిక విద్యను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు, మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట కార్యాలయ అధికారులు పిలుపునిచ్చారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (కే ఎల్ బి ఎల్ ఎల్ హెచ్ టి) పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అభివృద్ధి అధికారి శ్రీ బి. రాజేష్ బాబు, సహాయ అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సంప్రదాయ కోర్సులకు మాత్రమే పరిమితం కాకుండా 100% ఉపాధి అవకాశాలు కలిగిన సాంకేతిక వృత్తి విద్యా కోర్సులపై దృష్టి సారించాలని సూచించారు.2026--27 విద్యాసంవత్సరానికి గాను డిప్లొమా




ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సు ప్రత్యేకతలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గించే విధంగా ప్రభుత్వం ప్రతి నెల రూ.2,500 స్టైఫండ్ అందిస్తోందని, చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అదనంగా నెలకు రూ.5,000 స్టైఫండ్ కల్పిస్తోందని తెలిపారు.ఏడాదికి కేవలం రూ.4,250 నామమాత్రపు ఫీజుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అభ్యసించే ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రముఖ వస్త్ర పరిశ్రమల్లో డిజైనర్లు, మేనేజర్లు వంటి పదవుల్లో స్థిరపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత అని, మొత్తం 60 సీట్లు మెరిట్ ఆధారంగా భర్తీ చేయబడతాయని తెలిపారు. దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ చివరి వారమని, హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న దరఖాస్తు కేంద్రంలో అప్లికేషన్లు సమర్పించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు గారు, శ్రీ బత్తుల సతీష్ గారు, శ్రీ సౌడమ్ నరసింహులు గారు పాల్గొన్నారు. అలాగే ఐఐహెచ్‌టి సిబ్బంది శ్రీ ఎం. శివమణి గారు, శ్రీమతి బి. స్వప్న గారు (అధ్యాపకులు) కూడా హాజరయ్యారు. పలు పాఠశాలల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఫ్రిజ్ లు, మందుల డబ్బాలు .కార్యాలయ ఆవరణలో ఉండటం చూసిన కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ప్రోగ్రామ్ అధికారిని ప్రశ్నించగా ఫ్రిజ్ లు తిరిగి పంపించాల్సి ఉందని, మందులు పిహెచ్ సి లకు సరఫరా చేయాల్సి ఉందని వివరణ ఇచ్చారు. నిబంధనల ప్రకారం మందులను ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఎంపీ డీకే అరుణ జోక్యం

**-బీజేపీ నాయకుల హర్షం**

మల్దకల్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ సోమవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి,కొనుగోలు కాని మొక్కజొన్న పంటతో పాటు వరి ధాన్యం,ఇతర పంటలను పరిశీలించారు.రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఆమె,మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్‌కు స్పందించిన ప్రభుత్వం మంగళవారం మల్దకల్,గట్టు మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో మల్దకల్ మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రైతుల సమస్యలపై డీకే అరుణ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతుల తరఫున డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు దామ నాగరాజు,బీజేపీ నాయకులు నరసింహులు,వాసు రెడ్డి,తిమ్మప్ప,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బావుల వద్ద చిన్నారుల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం



**మల్దకల్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):**
వేసవి సెలవుల నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని పలు గ్రామాల్లో బావుల వద్ద చిన్నారులు ఈత కొట్టడానికి ఎక్కువగా రావడంతో వారి ప్రాణ భద్రత దృష్ట్యా మల్దకల్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు,మల్దకల్ ఎస్ఐ శ్రీహరి సూచనలతో ఏఎస్సై ఈశ్వరయ్య,కానిస్టేబుళ్లు సురేశ్ నాయుడు,తిప్పరెడ్డి తదితరులు గ్రామాల్లోని బావుల వద్దకు వెళ్లి చిన్నారులకు భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు చిన్నారులకు పలు జాగ్రత్తలు వివరించారు.బావులకు ఈత కొట్టడానికి వెళ్లే ముందు తల్లిదండ్రులు లేదా పెద్దలకు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు.స్నేహితులతో కలిసి సరదాగా ఒంటరిగా వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు.బావుల వద్ద ఆడుకోవడం లేదా ఈత కొట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,జారి పడే ప్రమాదం ఉండే అవకాశం ఉందని తెలిపారు.ఈత రాకపోయినా నీళ్లలోకి దిగడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు.అందువల్ల పెద్దల పర్యవేక్షణలోనే ఈత కొట్టాలని సూచించారు.అలాగే పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని,పిల్లలు నీటిలో ఉన్న సమయంలో పెద్దలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని,ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమని పోలీసులు తెలిపారు.గ్రామాల్లోని బావుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మల్దకల్ పోలీసులు సూచించారు.

# క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలను అరికట్టాలి

### -రెవిన్యూ డివిజనల్ అధికారి సురేష్



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
ప్రజా పాలన - ప్రగతి నివేదిక కార్యక్రమాలలో భాగంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకంలోమంగళవారం మండల స్థాయి సమావేశం పాత కలెక్టరేట్లోని ఐసిడిఎస్ భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెవిన్యూ డివిజనల్ అధికారి సురేష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలను అడ్డుకోవటంలో అంగన్వాడి కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని అన్నారు.అనంతరం మండల రెవెన్యూ అధికారి సబితారాణి డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్,
మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పలు సూచనలు
చేశారు.ఇన్చార్జి సిడిపిఓ శోభారాణి మాట్లాడుతూ అంగన్వాడిలలో ప్రజా పాలన ప్రగతి నివేదికలో చేసిన కార్యక్రమాలపై,కిశోర బాలికలకు బాల్య వివాహాలు జరగకుండా,అంగన్వాడిల పరిధిలో సమావేశాలు పెట్టాలని,పిల్లల బరువులు ఎత్తు,ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి,బ్లాక్ కోఆర్డినేటర్ కృష్ణవేణి సఖి,హెల్ప్ లైన్,భరోసా,అంగన్వాడీ టీచర్లు కిషోర బాలికలు,తల్లులు పాల్గొన్నారు.

# వడదెబ్బ వార్డులో ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు

### -సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రికి వస్తున్న గర్భిణీలు,ఇతర రోగులకు నిత్యం ఉపయోగపడేలా ప్రత్యేకంగా తాగునీటి వసతిని,ఓ.పి.సమయంలో రోగులు కూర్చునుటకు ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఉషారాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రతిరోజు పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా ఆసుపత్రికి వచ్చిన రోగులలకు మెరుగైన ఆరోగ్య సేవలలు వసతులను కూడా
కల్పిస్తున్నామని అన్నారు.వివిధ దూర ప్రాంతాల నుండి వస్తున్న గర్భిణీలు స్కానింగ్ ఇతర మూత్ర రక్త పరీక్షలకు చేయించుకొనుటకు గంటల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి ఉంటుందని ఆసుపత్రిలోనివార్డులలో ప్రత్యేకంగా 14 నూతన స్టీల్ కుర్చీలు,20 త్రాగునీరు డబ్బాలు,50 ఫ్యాన్లను ఏర్పాటు చేసామని,వడదెబ్బ దృష్టిలో ఉంచుకొని వేడిమికి తట్టు కోలేకపోతున్న (ఓ.పి.)రోగులకు ఆసుపత్రిఆవరణలో కూర్చునుటకు ప్రత్యేకంగా వసతులు కల్పించామని వడదెబ్బ రోగులకోసం ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని ఉంచి 24 గంటలు వడదెబ్బ రోగులను ఆరోగ్య సేవలతో పాటు,పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ సి.జె. వసంత్ కుమార్,రేసిడెంట్ మెడికల్ అధికారులు డాక్టర్. ప్రశాంత్,డాక్టర్ రోహిత్,ఇతర పాల్గొన్నారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాలలో పాఠశాల విద్యార్థినిలకు మరియు కళాశాల విద్యార్థినులకు షిటీమ్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన
కల్పించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల,అచ్చంపేట అక్షరం స్టడీ హాల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయం తాడూరులో గ్రాాజూ సొసైటీ లో,సూర్యలత స్పిన్నింగ్ మిల్ ఊరుకొండలో షీ-
టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ద్వారా మీ రక్షణ మా బాధ్యత అంటూ వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సిఐ నాగరాజు,ఎస్సై సద్దాం,తాడూరు ఎస్ఐ గురుస్వామి,ఉర్కొండ ఎస్సై,షి టీమ్ ఎస్సై రజిత,ఏఎస్ఐ రాజ్యలక్ష్మి నాగర్ కర్నూల్ షి-టీం సభ్యులు,విద్యార్థిని-విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి విద్యార్థులు

**అచ్చంపేట ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి**
లింగాల మండల కేంద్రానికి చెందిన నల్లగొండ శేఖర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన పదవ తరగతి 1991 బ్యాచ్కు చెందిన శేఖర్ తోటి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమ స్నేహితుడి కుటుంబానికి తోడుగా నిలవాలని సంకల్పించిన వారు కలిసి రూ.20,000లను సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సహాయాన్ని శేఖర్ భార్య సుమలత, కుమార్తె చైత్ర అందజేసి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, శేఖర్తో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి ఎప్పుడూ తమ అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1991 బ్యాచ్కు చెందిన మిత్రులు విజయలక్ష్మి, నసీర్ ఖాన్ ఖలీద్, శ్రీను, (బడా )హసన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు. స్నేహబంధాన్ని నిలబెట్టుకుంటూ కష్టకాలంలో ముందుకు వచ్చి సహాయం చేసిన వారి సేవా భావాన్ని స్థానికులు ప్రశంసించారు.



# మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డి.ఎస్.పి

ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)మహమ్మదాబాద్: మహబూబ్ నగర్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మంగళవారం మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని వివిధ విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతూ, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. కేసులకు సంబంధించిన రికార్డులను సమయానికి అప్డేట్ చేస్తూ, అన్ని వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయాలని పేర్కొన్నారు.అలాగే పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తారని గుర్తుంచుకుని, వారికి తగిన సహాయం అందించాలన్నారు.పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్న బీజేపీ కార్యకర్తను పరామర్శించిన డా. వెన్న ఈశ్వరప్ప

ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)గండేడ్: పగిడ్యల్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త సంగమేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఆయనను ఈరోజు పరామర్శించారు.ఈ సందర్భంగా సంగమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గండేడ్ మండల ప్రధాన కార్యదర్శి జి మల్కయ్య, భద్రేశ్వర్, కృష్ణయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక.



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ ( ఐ డి ఓ సి) భవన నిర్మాణ పనులను మే నెలాఖరు నాటికి పూర్తి చేసి జూన్ 2 న ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక ఆర్.అండ్.బీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవనంలోని కలెక్టర్ ఛాంబర్, మీటింగ్ హాల్, వివిధ సెక్షన్ గదులలో కొనసాగుతున్న పనులను చూశారు. మిగిలిన పనులన్నీ మే నెలాఖరు వరకు పూర్తి చేసి జూన్ 2న కొత్త కలెక్టరేట్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించగా, ఆర్ అండ్ బీ అధికారులు జూన్ 2 వరకు నిర్మాణ పనులు పూర్తి కావడం సాధ్యం కాదని, జులై నెలలో పూర్తి అవుతాయని చెప్పారు. మ్యాన్ పవర్ పెంచుకుని ఎలాగైనా మే నెలాఖరు వరకు పూర్తి చేసే ప్రయత్నం చేయాలని కలెక్టర్ మరోసారి అధికారులకు సూచించారు. అయితే నూతన కలెక్టరేట్ భవన నిర్మాణానికి మంజూరైన నిధులు సరిపోవడం లేదని అదనంగా నిధులు కావాలని అధికారులు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. కలెక్టరేట్ భవనంలో అవసరమైన ఫర్నిచర్ టెండర్ ఎవరు తీసుకున్నారనీ, మిగతా ఫర్నిచర్ అంతా సమకూర్చాలని ఆమె ఆదేశించారు. భవన ఆవరణలో గ్రీనరీ, వాహనాల పార్కింగ్, అంతర్గత రహదారుల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్.ఈ. వెంకట రమణ, డీ.ఈ. రాములు, ఏ ఈ లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## మహిళా పెట్రోల్ బంక్ నిర్వహణ భేష్

- రాష్ట్రంలో పేట పెట్రోల్ బంక్ కు మంచి పేరుంది.
- కొత్త ఆలోచనతో మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి.
-జెడ్ ఎం ఎస్ సమావేశంలో కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక.



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా పెట్రోల్ బంక్ కు రాష్ట్రంలో మంచి పేరు ఉందని, బంక్ లాభాల బాటలో నడుస్తుందని, ఐ అండ్ పీ ఆర్ కమిషనర్ గా తాను మహిళా పెట్రోల్ బంక్ నిర్వహణ గురించి పలు పత్రికలలో పాజిటివ్ కథనాల ను ప్రచురితం చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ఇప్పుడు తానే నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా వచ్చానని, జిల్లాలో కొత్త కొత్త ఆలోచనలతో పెట్రోల్ బంక్ లా మరిన్ని కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడదామని కలెక్టర్ తెలిపారు. మంగళ వారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ భవనంలో జిల్లా మహిళా సమాఖ్య ఈ.సీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో గత నెల నిర్వహించిన సమావేశం పై సమీక్ష, ఎస్.హెచ్ జీ ల పనితీరు, జిల్లా సమాఖ్య, పెట్రోల్ బంక్ లావాదేవీలు, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితర అంశాల గురించి చర్చించారు. సమావేశంలో డీ ఆర్డీ వో మొగులప్ప, సెర్ప్ పి.ఎం. బాలస్వామి, డి పి ఎం గోవింద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు అరుంధతి, సుజాత, కోశాధికారి అంజమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ పై సమీక్షించిన కలెక్టర్




**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

కేంద్ర ఎన్నికల సంఘం దేశ వ్యాప్తంగా సమగ్రమైన, పారదర్శక మైన ఓటరు జాబితాలను రూపొందించడానికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్. ఐ.ఆర్) ప్రక్రియ కు శ్రీకారం చుట్టిందనీ, జిల్లాలో ఈ ప్రక్రియను మూడు రోజుల్లో వేగం చేసి 85 శాతం మ్యాపింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి కలెక్టర్ ఎస్. ఐ.ఆర్, సాదా బైనామా పై తహసీల్దార్లు, డీటీలు, సూపర్ వైజర్లు, ఏ ఈ ఆర్ వో లతో సమీక్ష జరిపారు. ఎస్. ఐ ఆర్ ప్రక్రియను చాలా పారదర్శకంగా చేయాలన్నారు. జిల్లాలోని ప్రతీ పోలింగ్ కేంద్రంలో 85 శాతం పూర్తి చేయాలని ఆమె తెల్చి చెప్పారు. లేని పక్షంలో సంబంధిత అధికారులు, ఉద్యోగులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అనంతరం సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పై తహసిల్దార్ల తో చర్చించారు. జీవో 74, 76 ప్రకారం సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 2075 సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, 2674 సర్వే నంబర్లను విచారణ చేసి ఈ నెలాఖరు నాటికి ఆయా దరఖాస్తులను అనుమతించాలని, లేదా తిరస్కరించాలని, ఆయా దరఖాస్తులను అనుమతించిన, తిరస్కరించిన కారణాలను స్పష్టంగా పేర్కొనాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తహసిల్దార్ల కు సూచించారు. చివరగా భూ భారతి పెండింగ్ దరఖాస్తులపై చర్చించి వాటిని క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



## కొమిరెడ్డిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గండీడ్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**

ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి ప్రారంభించగా, కాంగ్రెస్ యువ నాయకుడు టైగర్ రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైగర్ రవీందర్ మాట్లాడుతూ, రైతులు ప్రైవేట్ దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో రాధమ్మ వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ , గ్రామ రైతులు, రిటైర్డ్ కండక్టర్ వెంకట్ రెడ్డి అశోక్ గౌడ్ మాషయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఈదురుగాలులతో భారి వర్షం

-మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్న
-నేలకొరిగిన వృక్షాలు,ఫ్లెక్సీలు





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం ఈదురు గాలులతో కూడిన భారి వర్షం కురిసింది.సాయంత్రం 6:00 గంటలకు ఒక్క సారిగా మబ్బులు కమ్మి ఈదురు గాలులు,ఉరుములు మెరుపులతో వడగండ్ల వర్షం కురిసింది.విపరీతమైన ఈదురు గాలి వీచడంతో చెట్లు,ఫ్లెక్సీలు పడిపోయాయి.అకాల వర్షం తో వ్యవసాయ మార్కెట్ యార్డ్ సంచుల్లో నింపే అవకాశం లేకపోవడంతో కుప్పలుగా పోసిన మొక్క జొన్న తడవకుండా కవర్లు కప్పేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు.అకాల వర్షం రాకతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.



# జడ్చర్లలో బీఆర్ఎస్ రాస్తారోకో

**-- మక్కల కొనుగోలులో జాప్యంపై రైతుల ఆగ్రహం**
**- గన్నీ బ్యాగులు, రవాణా సదుపాయాలు కల్పించాలని డిమాండ్**

జడ్చర్ల, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ): మక్కలను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్లలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. కాటన్ మార్కెట్ సమీపంలోని కల్వకుర్తి రోడ్డుపై జరిగిన ఈ నిరసన కార్యక్రమం సుమారు రెండు గంటల పాటు సాగింది. రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్ కొడుగల్ యాదయ్య మాట్లాడుతూ, మక్క రైతుల సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో కష్టపడి పంట పండించినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్కెట్ యార్డులో గన్నీ బ్యాగులు, కూపన్లు, సుత్తిలి వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొనుగోలు చేసిన మక్కలను సకాలంలో రవాణా చేయకపోవడంతో రైతులు నెల రోజులుగా కుటుంబాలకు దూరంగా యార్డుల్లోనే ఉండి కాపలా కాయాల్సిన



పరిస్థితి నెలకొన్నదని అన్నారు. హమాలి పేరుతో ఒక్కో బస్తాకు రూ.27 నుంచి రూ.50 వరకు వసూలు చేయడం అన్యాయమని, అదనపు బస్తాలు కూడా రైతులే సమకూర్చాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మక్కలను కొనుగోలు చేయడంతో పాటు అవసరమైన గన్నీ బ్యాగులు అందించి, ధాన్యాన్ని త్వరగా రవాణా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణిల్ చందర్, ఇంతియాజ్ ఖాన్, నాగిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, కరాటే శ్రీను, రమేష్ జీతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు చేరాలి: జిల్లా న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి చేరేలా అధికారులు కృషి చేయాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. ప్రియాంక, జిల్లా న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంకకు జడ్జి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ ప్రియాంక జడ్జికి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

# రేపే తెలంగాణ 10వ తరగతి ఫలితాలు విడుదల విద్యార్థుల్లో ఉత్కంఠ

### కొల్లాపూర్ మండల ఎంఈఓ

కొల్లాపూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ మండల మరియు పెండ్లవెల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాల విద్యార్థులు విద్యార్థినీలు పదవ తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విడుదల కాబోతున్నాయి మండల ఎంఈఓ తెలిపారు. మండల విద్యాధికారి కొల్లాపూర్ ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో ముఖాముఖి మాట్లాడిన మండల ఎంఈఓ.

తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారుల సమాచారం. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు అని కొల్లాపూర్ ఎంఈఓ మండల విద్యాధికారుల సమాచారం.ఈ సంవత్సరం పదో తరగతి ప్రధాన పరీక్షలు మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభమై ఏప్రిల్ 13వ తేదీ వరకు కొనసాగాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.





పరీక్షల అనంతరం జవాబుపత్రాల మూల్యాంకనం వేగంగా చేపట్టిన అధికారులు, ఏప్రిల్ 23వ తేదీతో మూల్యాంకన ప్రక్రియను పూర్తిచేశారు. ప్రస్తుతం ఫలితాల విడుదలకు సంబంధించిన తుది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల అధికారి తెలిపారు.ఫలితాల కోసం విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. ఫలితాలు విడుదలైన వెంటనే అధికారిక వెబ్సైట్ల ద్వారా విద్యార్థులు తమ మార్కులను తెలుసుకోవచ్చు. పని మండల విద్యాధికారి ప్రకటనలు తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ కొరత కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే- సిపిఐ

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 28**

జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత కేంద్ర వైపల్యమేనని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. వనపర్తి భగత్ సింగ్ నగర్ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అమెరికా ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధం వస్తుందని ముందే తెలిసినా ఇంధనాన్ని నిలువ చేసుకోవడంలో కేంద్రం విఫలమైందన్నారు. జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరతతో వినియోగదారులు అల్లాడుతున్నారన్నారు. వనపర్తి పట్టణం, మండలాల్లో బంకులన్నీ నో స్టాక్ బోర్డుతో కనిపిస్తున్నాయన్నారు. పెట్రోల్ డీజిల్ ఉన్న బంకుల వద్ద వందలాదిమంది క్యూ కడుతున్నారని గొడవలు జరుగుతున్నాయి అన్నారు. దీని అవకాశంగా తీసుకొని పట్టణంలో కొందరు లీటర్ పెట్రోల్ రూ. 200 లకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ లేక అల్లాడుతున్న ప్రజలకు ఇప్పుడు పెట్రోల్ డీజిల్ కొరత కూడా ఏర్పడటంతో దిక్కు తోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో వరి కోతలు ఊపందుకున్నాయని మిషన్లకు డీజిల్ దొరకటం లేదన్నారు. ఆటోలు జీపులు కార్లు అద్దెకు నడుపుకునే వారికి కూడా పెట్రోల్ డీజిల్ దొరకటం లేదన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ కొరతను తీర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మోష, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, పెబ్బేర్ పట్టణ నేత శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక తవ్వకాలపై ఎంపీ ఆగ్రహం

గండిడ్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) మహబూబ్నగర్ కలెక్టరేట్‌లో ఈరోజు జరిగిన దిశా సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అక్రమ ఇసుక తవ్వకాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముఖ్యంగా సాలార్ నగర్ ప్రాజెక్ట్ పరిధి నుంచి సల్కరిపేట్ మరియు పగిడాల్ గ్రామాల వరకు గత మూడు సంవత్సరాలుగా రాత్రిపూట విస్తృతంగా అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. సుమారు పది లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమంగా తవ్వబడినట్లు సమాచారం ఉందన్నారు.ఈ నేపథ్యంలో మైనింగ్ శాఖతో సమగ్ర విచారణ చేపట్టాలని, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఇసుక దొరకకపోతుండగా, అక్రమంగా తవ్విన ఇసుకను లారీలలో నింపి పట్టణాలకు తరలిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం బీజేపీ నాయకులు జి. శ్రీనివాస్, శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మల్కయ్య, భద్రేశ్వర్, కృష్ణయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే పనులపై వేగం పెంచాలి

**-- ఎంపీ డీకే అరుణ ఆదేశం**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లాలో రైల్వే శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై ఎంపీ డీకే అరుణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి రైల్వే, రెవెన్యూ అధికారులతో మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

మహబూబ్‌నగర్--ధోన్ రైల్వే మార్గం డబ్లింగ్ పనులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ ఆదేశించారు. పట్టణంలోని టీడీ గుట్ట ప్రాంతంలో మంజూరైన కొత్త పనులను ఆలస్యం లేకుండా ప్రారంభించాలని సూచించారు. రైల్వే శాఖ చేపట్టిన అండర్‌పాస్ పనులు కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని తెలిపారు. అభివృద్ధి పనులు సమయానికి పూర్తి కావాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిప్రియ, ఆర్డీవో నవీన్, రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

